జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అరుణ్‌కుమార్

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై నిర్లక్ష్యం

రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

అక్టోబర్ 2న సిపిఎం రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర విభజన జరిగి సుమారు పది సంవత్సరాలు పూర్తవుతున్నా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి ఇచ్చిన హామీలు అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. శనివారం నాడు గణేనాయక్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వెనుకబడిన ప్రాంతాల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, వి. సావిత్రిలతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర సదస్సును అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతున్నారు. రాయలసీమలోని ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఉత్తరాంధ్రలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ప్రకాశం జిల్లాలు అత్యంత వెనుకబడిన జిల్లాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించినా వాటి అభివద్ధికి ఎలాంటి చర్యలూ తీసుకోవడంలేదన్నారు. రాష్ట్ర అభివద్ధి అంటే వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి అని తెలిపారు. రాష్ట్ర ప్రజల హక్కుగా ఉన్న విభజన చట్టం హామీల గురించి అడగాల్సిన, పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నా కేంద్ర బిజెపి విధానాలకు మద్దతుదారుగా ఉండడం విచారకరం అన్నారు. విభజన చట్టంలో భాగంగా అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, బెల్, నాసెన్ పరిశ్రమలు, టెక్స్టైల్ పార్క్, కడపలో ఉక్కు పరిశ్రమ, కర్నూలులో రూ. 400 కోట్లతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి), రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై- విశాఖ పారిశ్రామిక కారిడార్ వంటి అనేక హామీల్లో గత తొమ్మిది సంవత్సరాల్లో ఒక్కటీ కూడా పూర్తి అమలు కాలేదు. కొన్ని శంకుస్థాపన దశలోనే ఆగిపోయాయన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార వంటి ప్రాజక్టుల నిర్మాణం, నిర్వాసితులకు పునరావాసం, విజయననగరంలో నిర్మిస్తామన్నా గిరిజన కేంద్రీయ యూనివర్శిటీ, విశాఖపట్నంలో పెట్రోలియం యూనివర్శిటీలు ఇప్పటి వరకు పూర్తికాలేదన్నారు. ఇదిచాలదన్నట్లు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా సిపిఎం రాష్ట్ర సదస్సు అనంతపురంలో జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. సిపిఐ, సిపిఐఎంఎల్, సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) ఎసుసిఐ (సి) జిల్లా కార్యదర్శులు, మానవహక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, బాషా, బోస్ తదితరులు ఇందులో పాల్గొంటారని చెప్పారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేద్దాం

- జిల్లా వ్యాప్తంగా తొలిరోజు 34 ప్రాంతాల్లో క్యాంపులు
- జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా స్పెషల్ ఆఫీసర్ హెచ్.అరుణ్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందని, జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా స్పెషల్ ఆఫీసర్, సివిల్ సప్లయిస్ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ పేర్కొన్నారు. రాప్తాడు మండలం బొమ్మేపర్తి గ్రామంలోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 34 ప్రాంతాల్లో జగన్న సురక్ష క్యాంపులు జరుగుతున్నాయన్నారు. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 24 వతేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు జరుగుతాయన్నారు. ప్రభుత్వ వైద్యులు, స్పెషలిస్టులు ఇందులో పాల్గొంటున్నారని, మొత్తం శరీరానికి సంబంధించిన వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఎంహెచ్ఒ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బాగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద క్యాంపులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఎంహెచ్ఒ డా॥ఈబి.దేవి, డిసిఎహెచ్ఎస్ పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డా॥కిరణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, డీఎస్ఒ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరంలోని పాత ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎంలను కలెక్టర్ ఎం.గౌతమి శనివారం ఉదయం తనిఖీ చేశారు. డిఆర్ఒ గాయత్రీదేవి, ఆర్డీవో మధుసూదన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి వీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గోడౌన్ల వద్ద పూర్తి స్థాయిలో భద్రత కల్పించాలన్నారు. ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలతో పాటు గదుల్లో ఉన్న వివి.ప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తు సామగ్రిని, భద్రత చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ కనకరాజు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

డాబాలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

జిల్లావ్యాప్తంగా దాబాలపై దాడులు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న జిల్లాలోని డాబాలు, హోటళ్లపై పోలీసులు శనివారం దాడులు, తనిఖీలు నిర్వహించారు. 'అనంతలో' డాబా(ర్లు) అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన పోలీసులు జిల్లావ్యాప్తంగా హోటళ్లు, డాబాలపై తనిఖీలు, దాడులు చేశారు. ముఖ్యంగా జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న డాబాలపై దాడులు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ హోటళ్లు, డాబాల్లో మద్యం విక్రయించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధమన్నారు. జిల్లాలోని హోటళ్లు, డాబాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా కర్నాటక మద్యం అక్రమ రవాణా, విక్రయాలు జరుగుతున్నా, డాబాల్లో మద్యం తాగడానికి అనుమతిస్తున్నా ఫోన్ నెంబర్ 94407 96800కు సమాచారం తెలియజేయాలని కోరారు. వీటితోపాటు నగరంలోని లాడ్జీలను తనిఖీ చేశారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

21 కిలోలు స్వాధీనం

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

అనంతపురం ఒకటవ, నాలుగవ పట్టణ పోలీసులు వేర్వేరుగా 18 మంది గంజాయి సరఫరాదారులు, విక్రేతల ముఠాలను అరెస్ట్ చేశారు. వీరి నుంచి 21 కిలోల గంజాయి, 18 సెల్ ఫోన్లు, 2 ఆటోలు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్ ఇందుకు సంబంధించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు. వన్‌టౌన్ పోలీసుల పరిధిలో అనంతపురం నగరంలోని రాణీ నగర్‌కు చెందిన పి.జాఫర్ అలియాస్ గోరా, ప్రశాంతినగర్‌కు చెందిన కొలిమి షబ్బీర్, కొలిమి మహమ్మద్ నజీర్, భవానీనగర్‌కు చెందిన టిఎన్.నవీన్ కుమార్ అలియాస్ కోడి, కాకినాడలోని గొల్లప్రోలు మండలం పాతమల్లవరం గ్రామానికి చెందిన కె.సత్యనారాయణ, అనంతపురంలోని రంగస్వామినగర్‌కు చెందిన జి.లోకేష్, జనశక్తి నగర్‌కు చెందిన జావెద్ హుస్సేన్, షెక్షావలి, ఏఎస్సార్ నగర్‌కు చెందిన పి.నవీన్‌లను అరెస్టు చేశారు. వీరినుంచి 11 కిలోల గంజాయి, 9 సెల్ ఫోన్లు, 1 ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో జాఫర్ ఖాన్ ముఖ్యుడు. జాఫర్, షబ్బీర్, నజీర్‌లు కలిసి చింతపల్లి, గొల్లప్రోలు ప్రాంతాల్లో అరుణ్ అలియాస్ చిట్టి, అఖిల్ అలియాస్ అంకిత్, మరికొంతమంది దగ్గర నుంచి కిలో గంజాయి రూ.4 లేదా 5 వేలకు సేకరించి అక్రమంగా అనంతపురం తీసుకొస్తారు. ఇదే గంజాయిని కిలో రూ.15 వేల ప్రకారం నవీన్, సత్యనారాయణ, లోకేష్, జావెద్, నక్కనవీన్, షేక్షావలికు విక్రయిస్తారు. వీరు పొట్లాలుగా మార్చుకుని రైల్వే స్టేషన్లు, బస్టాండ్ ఏరియాలలో అమ్ముతుంటారు. వీరిపై అందిన సమాచారం మేరకు అనంతపురం చెరువుకట్ట సుంకులమ్మ దేవాలయం వద్ద ముఠాను వన్ టౌన్ సిఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. ఇక నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో నగరంలోని తపోవనంకు చెందిన కోయలదిన్నె పవన్ కుమార్, బోయవంశీకష్ణ, సోమనాథ్ నగర్‌కు చెందిన పయ్యావుల లోకనాథ్ నాయుడు, సయ్యద్ ఖాజా హుస్సేన్, బళ్లారి బైపాస్‌కు చెందిన గాండ్ల భరత్ కుమార్, ఎ.నారాయణ పురానికి చెందిన సాకే తిమోతి, మూడవ రోడ్డుకు చెందిన గాజుల దిలీప్, డీమార్ట్ వెనుక ఉన్న చిన్నపరెడ్డి గారి హేమసాయిరెడ్డి, పాపంపేటకు చెందిన రెప్పల హాజీజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 10 కిలోల గంజాయి, 9 సెల్ ఫోన్లు, 2 ఆటోలు, 2 స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో జాఫర్ గంజాయిని తెచ్చి పవన్ కుమార్, లోకనాథ్ నాయుడులకు కిలో రూ.6 వేల చొప్పున అమ్ముతాడు. వీరిద్దరూ ముఠాలోని మిగిలిన వారికి కిలో రూ.10 వేల చొప్పున అమ్ముతారు. ఈ ముఠాను తపోవనం సర్కిల్ వద్ద నాల్గవ పట్టణ సిఐ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. జిల్లాలో గంజాయి విక్రయాలను పూర్తిగా అదుపు చేసేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఎస్పీ తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న ఎస్పీ

నిత్యావసరాల పంపిణీ సక్రమంగా జరగాలి

సివిల్ సప్లయిస్ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ఇంటింటికీ నిత్యావసరాల పంపిణీ సక్రమంగా అమలయ్యేలా చూడాలని సివిల్ సప్లయిస్ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గహంలో ఇంటింటికీ నిత్యావసరాల పంపిణీ, సివిల్ సప్లయిస్ అంశాలపై కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి వచ్చే బియ్యం నాణ్యతగా ఉందా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి నిత్యావసరాలు పంపిణీ ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిత్యావసరాల పంపిణీ జరిగేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో శోభారాణి, సివిల్ సప్లై ఇన్‌ఛార్జి డిఎం నీలమయ్య, విజిలెన్స్ సిఐ సాయి ప్రసాద్‌తో పాటు సిఎస్‌డిటిలు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంపిపి

ఉరవకొండ : రానున్న పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో వంతశాతం ఉత్తీర్ణత సాధించాలని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి సూచించారు. శనివారం విడపనకల్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలతో పాటు మాలాపురం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను ఎంపీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. కావున ఉపాధ్యాయులు కూడా సబ్జెక్టుల వారీగా ప్రత్యేక దృష్టి సారించి వందశాతం విద్యార్థులు పాసయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఏజెన్సీ నిర్వాహకులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితోపాటు వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిది మానవ హక్కుల ఉల్లంఘన : విప్

రాయదుర్గం : హిందూపురంలో టిడిపి నాయకులు ప్రజా మద్దతు లేని బలవంతపు దొంగ దీక్షలో భాగంగా ఆటో డ్రైవర్లకు రూ.వెయ్యి చొప్పున డబ్బులు ఇచ్చి గుండు గీయించడం కిరాతకమైన చర్య అని విప్ కాపు రామచంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సాక్షాత్తూ బలహీన వర్గాలకు చెందిన ఆటో డ్రైవర్లకు గుండు చేయించి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారన్నారు. ఘటనపై వెంటనే విచారణ చేపట్టి దీనికి కారకులైన, బూటకపు దీక్షలు చేయిస్తున్న టిడిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుష్ప్రచారాలు, దుష్టమైన కార్యాలు చేయడం టిడిపి నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఇలాంటి నాటకాలు ఆపకపోతే సమాజంలో అశాంతి నెలకొనే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇదివరకే టిడిపి నాయకులు సామాజిక మధ్యమాల్లో న్యాయమూర్తులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టి అభాసులపాలై హైకోర్టు ఆదేశాలతో చట్టపరమైన చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే హిందూపురంలో జరిగిన ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు ఒక దొంగల ముఠా నాయకుడిగా మారాడన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో అవినీతికి పాల్పడి సాక్ష్యాధారాలతో సహా పట్టుబడి రాజమండ్రి జైలులో ఊచలు లెక్క పెడుతున్నాడన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బూటకపు, మోసపూరిత, బలవంతపు నిరసనలను వెంటనే ఆపాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

కసాపురం ఆలయ హుండీ దోపిడీపై విచారించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంతకల్లు

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఉన్న హుండీల్లో జరిగిన కానుకల దోపిడీపై సమగ్ర విచారణ చేపట్టాలని సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక దేవాలయ, ధర్మాదాయ శాఖ ఆర్జేసీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం కసాపురం ఆలయంలో భద్రత కోసం ఏర్పాటు చేసిన పవన్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుడు కృష్ణారెడ్డి హుండీలోని నగదును చోరీ చేయడం క్షమార్హం అన్నారు. దోపిడీపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏజెన్సీ నిర్వాహకుడైన కృష్ణారెడ్డి తన ఏజెన్సీ కింద ఆలయంలోని వివిధ విభాగాల్లో 71 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులను నియమించి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఎక్కడా కార్మిక చట్టాలను అమలు చేయడం లేదన్నారు. ఆలయ భద్రతకు అతడు అనర్హుడు అన్నారు. కావున వెంటనే ఏజెన్సీ రద్దు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు బి.శ్రీనివాసులు, తిమ్మప్ప, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ ఆర్‌జెసికి వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

అంతర్జాతీయ మహిళా క్రికెటర్ భారెడ్డి అనూషకు సన్మానం

నార్పల : మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ మహిళా క్రికెటర్ భారెడ్డి అనూషను రాష్ట్ర నాటక అకాడమీ మాజీ ఛైర్‌పర్సన్ చామలూరు రాగే హరిత, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజగోపాల్, తదితరులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా క్రికెట్ జట్టుకు నియోజకవర్గం నుంచి అనూష ప్రాతినిథ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధరాచెర్ల సర్పంచి సాకే రామాంజినేయులు, ఎంఎస్.హనుమంతురాయుడు, నారాయణస్వామి, రాజా, ఉపేంద్ర పాల్గొన్నారు.

క్రికెటర్ అనూషను సన్మానిస్తున్న రాజగోపాల్ దంపతులు

పశుపోషణకు ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం : సిఎం జగన్ పశుపోషణకు చేయూతను అందిస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు. శనివారం మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో ఉన్న శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, అనుసంధానమైన పశుపరిశోధన కేంద్రంలో (టి.ఎస్.పి) ట్రైబల్ సబ్‌ప్లాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశోధనా కేంద్రం శింగనమల మండలం నాగులగుడ్డం తండాను దత్తకు తీసుకుని 28 మంది రైతులు, బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన మరో ఇద్దరు రైతులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అంతేగాకుండా ట్రైబల్ సబ్ ప్లాన్, ఐసిఎఆర్, పశు పరిశోధనా కేంద్రం, పలమనేరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వేణు ఆర్థిక సహకారంతో ఒక్కొకరికి రెండు నెల్లూరు బ్రౌన్ పొట్టేళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ హెచ్.శ్రీనివాస నాయక్, పలమనేరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వేణు, డాక్టర్ రత్నకుమార్, ఎంపీపీ సునీత, జడ్పిటిసి భాస్కర్, సిద్ధరాంపురం సర్పంచి కొండన్న, నాయకులు చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, రేకులకుంట సాకే రామకృష్ణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పొట్టేళ్లు పొందిన రైతులతో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఓపిఎస్ అమలు చేయాల్సిందే..: ఏపిటిఎఫ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రాథమిక విద్య నిర్వీర్యం అయ్యేలా తీసుకొచ్చిన 117 జిఓ రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, ఎస్.సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో 31 డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, 117 జిఓతో ప్రాథమిక పాఠశాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. విద్యార్థులు లేక ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పని భారం ఎక్కువైందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు ప్రభుత్వం తెచ్చి ఉపాధ్యాయ లోకాన్ని ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. మినిమం టైం స్కేల్ పై నియమించబడిన1998, 2008 ఉపాధ్యాయులను రెగ్యులర్ ప్రతిపాదికన నియమించాలని, జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు, వైఖరి మార్చుకోవాలని, కేజీబీవీ సిబ్బందికి అన్ని రకాల రెగ్యులర్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ గాయత్రి దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డి.ప్రభాకర్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు డేనియల్, మోహన్ రెడ్డి, రాందాస్ రెడ్డి, రామాంజనేయులు, సతీష్, ఓబులేసు, సుభద్ర, రాష్ట్ర కౌన్సెలర్లు రమణ, శ్యామ్ రవి, అంజలీ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉరవకొండ

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వజ్రకూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ ఈశ్వరమ్మపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఉరవకొండలోని ఏఎస్‌డబ్ల్యుఓ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి మాట్లాడుతూ వార్డెన్ హాస్టల్లో సక్రమంగా లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకోలేక పోతున్నారన్నారు. ముఖ్యంగా మెనూ ప్రకారంగా భోజనం పెట్టడం లేదన్నారు. అలాగే మరుగుదొడ్లు బాగులేకపోవడంతో విద్యార్థులు ఆరు బయటకు వెళ్తున్నారన్నారు. కావున వెంటనే సంబంధిత వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎఎస్‌డబ్ల్యుఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అరుణ్, రషీద్, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి : జనసేన

అనంతపురం : జనసేన పార్టీ రోజురోజుకూ జనంలో బలపడుతున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుందుకు కృషి చేయాలని ఆపార్టీ ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సప్తగిరి సర్కిల్లోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల పార్టీ విస్తృస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపితో కలిసి ఐక్య కార్యాచరణతో ముందుకెళ్తామన్నారు. ఆ విధంగా క్షేత్రస్థాయిలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కాగా అధికార వైసిపి అభద్రతా భావం, ఓటమి భయంతో పెట్టే కేసులకు జనసైనికులు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, నాయకులు భవాని రవికుమార్, పొదిలి బాబురావు, పెండ్యాల శ్రీలత, పసుపులేటి పద్మావతి, జయరామ్‌రెడ్డి, ఈశ్వరయ్య, పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, అబ్దుల్, రాపా ధనుంజయ్, సంజీవరాయుడు, మణికంఠ, గౌతమ్, కిరణ్‌కుమార్, సురేష్, ఆనంద్, సిద్ధు, జయమ్మ, అవుకు విజయకుమార్, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్, నారాయణస్వామి, ముప్పూరి కృష్ణ, కృష్ణమూర్తి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

అనంతపురం : ఈనెల 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్దాసుపత్రి సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పిఎల్ఎన్.రెడ్డి రక్తదానం ఆవశ్యకతను వివరించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ మాట్లాడుతూ ఎస్-ఎస్‌బిఎన్ విద్యార్థులు రోజూ కనీసం ఐదు, ఆరుగురు రక్తదానం చేస్తూ ఉంటారన్నారు. ఇందులో భాగంగానే ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వారు ప్రతి ఏటా కళాశాలలో రక్తదాన శిబిరంతోపాటు రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ పివి.రమణారెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్, అనంతపురం మెడికల్ ఆఫీసర్ బి.జనార్దన్‌నాయక్, నర్సింగ్ ఆఫీసర్ సురేష్, పవన్, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.రమాదేవి, అధ్యాపకులు డాక్టర్ ఎన్.ఓబిరెడ్డి, డాక్టర్ జయరాం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్తికేయ, శివ, భార్గవ, నిఖిత, వందన, స్రవంతి, భావన, అంకిత, భాను, ముని, నంద, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge, Anantapuramu.
O.S. No. 630/2022
Between:
Karnataka Bank Ltd.,
Rep. by its Branch Manager, Anantapuramu ...**Plaintiff**
And
K.CHANDRASEKHAR ..**Defendant**
SUMMONS TO THE DEFENDANT
To,
K. Chandrasekhar S/o. Rajanna,
Kummaravandlapalli (Vi), KADIRI - 515 591
ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా వాది మీపై దాఖలు చేసిన కేసు మీ హాజరుకు గాను 2023 సంవత్సరం అక్టోబర్ నెల 3వ తేదీన ఉన్నది. ఆ రోజు మీరు కోర్టు ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు దాఖలు చేసుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 03-10-2023
M. మురళీమోహన్
వాది తరపు న్యాయవాది, అనంతపురము.

In the Court of the Principal Junior Civil Judge, Anantapuramu.
O.S. No. 631/2022
Between:
Karnataka Bank Ltd.,
Rep. by its Branch Manager, Anantapuramu ...**Plaintiff**
And
Prasad Somanappa ..**Defendant**
SUMMONS TO THE DEFENDANT
To,
Prasad Somanappa, S/o. Kondanna,
D.No.6/2/63, Kovur Nagar, Anantapuramu
ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా వాది మీపై దాఖలు చేసిన కేసు మీ హాజరుకు గాను 2023 సంవత్సరం అక్టోబర్ నెల 10వ తేదీన ఉన్నది. ఆ రోజు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు దాఖలు చేసుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 10-10-2023
M. మురళీమోహన్
వాది తరపు న్యాయవాది, అనంతపురము.

అనంతపురము మూడవ అదనపు జూనియర్ (Excise) సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S. 733/2021
Between:
వడ్డె అంకాళమ్మ మరియు ఇతరులు ..వాదులు
ఎదిరి
వడ్డె నాగరాజు@మల్లెల నాగరాజు తండ్రి వడ్డె గోవిందు పాళ్యం గ్రామం, నీలకంఠాపురం పోస్ట్, మడకశిర మండలం, అనంతపురము జిల్లా. .. ప్రతివాది
నోటీసు
పై దావాలో ప్రతివాదియైన వడ్డె నాగరాజు@మల్లెల నాగరాజు అనునతడు పై కోర్టువారి యెదుట 03-11-2023 (03-11-2023) తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు లేని యెడల సదరు ప్రతివాదిని ఎక్స్ పార్టీ చేసి అతని పరోక్షమున పై దావా తీర్మానించెదరని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
M.A. నాగేశ్వరి
(వాదుల పరం వకీలు), అనంతపురము.

In the Court of the Principal Junior Civil Judge, Anantapuramu.
O.S. 629/2022
Between:
Karnataka Bank Ltd.,
Rep. by its Branch Manager, Anantapuramu ...**Plaintiff**
And
NISHA DEEPAK SHARMA ..**Defendant**
SUMMONS TO THE DEFENDANT
NISHA DEEPAK SHARMA, W/o. Deepak Ashok Sharma D.No.2-140, 2nd Road, 6th Cross, Anantapuramu.
ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా వాది మీపై దాఖలు చేసిన కేసు మీ హాజరుకు గాను 2023 సంవత్సరం అక్టోబర్ నెల 20వ తేదీన ఉన్నది. ఆ రోజు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 20-10-2023
M. మురళీమోహన్
వాది తరపు న్యాయవాది, అనంతపురము.

In the Court of the Principal Junior Civil Judge, Anantapuramu.
O.S. 754/2021
Between:
Karnataka Bank Ltd.,
Rep. by its Branch Manager, Anantapuramu ...**Plaintiff**
And
M/s Gayathri Digital Marketing,
Rep. its proprietor C.Sreedevi ..**Defendant**
SUMMONS TO THE DEFENDANT
M/s Gayathri Digital Marketing, rep. its proprietor C.Sreedevi, W/o Chakali Hari Prasad, Proprietor, D.No.15/769-1, Kamala Nagar, Anantapuramu. Residing at D.No.6-1-522-1, Lakshmi Nagar, Anantapuramu.
ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా వాది మీపై దాఖలు చేసిన కేసు మీ హాజరుకు గాను 2023 సంవత్సరం నవంబర్ 2వ తేదీన ఉన్నది. ఆ రోజు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 2-11-2023
M. మురళీమోహన్
వాది తరపు న్యాయవాది, అనంతపురము.

In the Court of the Junior Civil Judge, GOOTY
IA No. 340/2020 OS No. 87/2020
Between:
C. Abdul Bashid age 70yrs
S/o. Late C.Mastan Sab, Karana, Street, Gooty (V and M), Anantapuramu (Dist.) ...**Plaintiff**
Vs
1) **S.Sreenivasulu** (diet) L.Rs
2) **S.Lakshmidevi** W/o.Late S.Sreenivasulu
3) **S.Chinna Kullayappa** S/o.Late Sreenivasulu
4) **S.Laxmidevi** D/o. Late Sreenivasulu Resident 3,4, Defendent Adzers, Hanuman Street, Tadipatri (V and M), Old Bustand, Anantapuramu Dist. ..**Defendants**
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీరు హాజరు నిమిత్తం 3-10-2023వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నచో తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించుదురు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B. Jaya Rami Reddy
Advocate, Gooty.

బహిరంగ ప్రకటన
యావన్మంది ప్రజానీకానికి పత్రికా ముఖంగా తెలియజేయడం ఏమనగా! అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, బొందలదిన్నె గ్రామ పొలంలోని క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు ఆస్తిని హక్కు దారులు మరియు యజమానులు అయినటువంటి 1) మొరం రోశిరెడ్డి కుమారుడు మొరం పుల్లారెడ్డి, ఇతని కుమార్తె అయిన 2) మొరం అపర్ణ మరియు 3) మొరం రోశిరెడ్డి కుమారుడు మొరం నారాయణ స్వామి ఇతని కుమార్తె అయిన 4) మొరం దివ్యజ్యోతి అనువారు సదరు ఆస్తిని నా క్లయింట్స్ అయినటువంటి 1) కంచం విజయ భాస్కర రెడ్డి గారి కుమారుడు కంచం లోకనాథరెడ్డి, 2) వంటెద్దు లక్ష్మికరరెడ్డి గారి భార్య వంటెద్దు ప్రసన్న మరియు 3) కొండ్రెడ్డి చిన్న రెడ్డెప్పరెడ్డి గారి కుమారుడు కొండ్రెడ్డి హరినాథరెడ్డి గారికి విక్రయించుటకు సమ్మతించినారు. కావున సదురు ఆస్తిపై ఎవరికి అయినను ఏవిధమైన హక్కులు గాని, అనుభవం గాని, అభ్యంతరాలు లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ దినం నుండి 15 రోజుల లోగా మా క్లయింట్స్‌కు గాని, నాకు గాని తెలియజేయుదురని ఇందు మూలముగా తెలియ జేయుచున్నాము.

షెడ్యూలు
అనంతపురం RD, తాడిపత్రి, SRD లో చేరిన తాడిపత్రి మండలం బొందలదిన్నె గ్రామ పొలంలోని భూమికి నెంబరు వారి వివరము.

బాబు	సర్వే నంబరు	ఎ.సెం.		ఎ.సెం.
స॥ పుంజి	92/2	3-24	నందు	3.04.

చెక్కుబంది: తూర్పు: మొరం లక్ష్మినారాయణ రెడ్డి భూమి; **పడమర :** వంక; **ఉత్తరం :** మొరం అశ్వర్థరెడ్డి వగైరాల భూమి; **దక్షిణ :** రోడ్డు.
N.U.DEVANATHA REDDY, Advocate, Tadipatri. Cell : 89190 16750

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని డ్రైవర్స్ కాలనీలో ఉన్న బుడ్డప్పనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.62 కోట్ల కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో 45 రోజుల పాటు 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం నియోజకవర్గంలో 21 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. సిఎం జగన్‌తో ఇది సాధ్యమైందన్నారు. గతంలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి పేద జీవితాల్లో వెలుగులు నింపితే ఆయనకు తగ్గ తనయుడిగా ఆరోగ్యశ్రీని పటిష్టం చేయడంతోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఐదు దశల్లో స్క్రీనింగ్ చేస్తూనే, మెరుగైన వైద్యం అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆస్పత్రులకు చేర్చి వైద్యం అందిస్తామన్నారు. ఇప్పటికే వాలంటీర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేశారని తెలిపారు. ఇకపోతే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఎంహెచ్ఒ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ ఓబిరెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు మీనాక్షి, జయమ్మ, లీలావతి, సైఫుల్లాబేగ్, సంపంగి రామాంజినేయులు, బాబా ఫక్రుద్దీన్, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ప్రజారోగ్యం కోసమే సిఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం వజ్రకరూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంచి వైద్యాన్ని అందించనే ఆలోచనతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మోనాలిసా, ఎంపిపి రమావత్‌దేవి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జిల్లా అదనపు వైద్యాధికారి అనుపమ జేమ్స్, నేతలు వెంకటరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఉస్మాన్, వైద్యనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సుశీల రాణి, సుంకమ్మ, పిఎసిఎస్ ఛైర్మన్ సుధీర్‌రెడ్డి, వైద్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే విడపనకల్ మండల పరిధిలోని ఉండబండ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ అబ్దుల్‌మునాఫ్, వైద్యాధికారులు అరుణకుమారి, శ్రీకాంత్, హరిత, అర్జున్, విడపనకలు జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచి ప్రకాష్‌గౌడ్, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, వెంకటేష్, కొత్తపల్లి మహేష్, ఓబుళప్ప, అంగన్వాడీ సిబ్బంది హేమలత, ప్రజలు పాల్గొన్నారు.

పుట్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు శింగనమల మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీతమ్మ తెలిపారు. శనివారం మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయడంతోపాటు మందులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్లపాడు సర్పంచి భారతి, తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఒ యోగానందరెడ్డి, డాక్టర్ శ్రీవాణి, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిధిలోని నాయనపల్లి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ మాట్లాడుతూ వైద్యం కోసం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడకుండా వారికి వద్దకే వైద్యం తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరికుమార్, ప్రాథమిక వైద్యశాల వైద్యులు ప్రవీణ్‌కుమార్, సూపర్‌వైజర్ అక్కులప్ప, ఎఎన్ఎంలు, సచివాలయ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని మల్లెల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సీనియర్ వైద్యులు ప్రజలకు పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిరెడ్డి, డాక్టర్ కళ్యాణ్‌కుమార్, ఎంపిడిఒ రామకృష్ణ, సర్పంచి గౌతమి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

నార్పల : మండల పరిధిలోని నాయనపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన న్యూట్రిషియన్ స్టాల్‌ను కలెక్టర్ గౌతమి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఐసిడిఎస్ పీడీ సి.దేవి, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ దివాకర్, అంగన్‌వాడీలు శైలజ, రామాంజనమ్మ, భావమ్మ, మస్తాన్‌బీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికే సిఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు. శనివారం మండల పరిధిలోని సిరివరం గ్రామ పంచాయతీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అద్భుతమైన పథకం జగనన్న ఆరోగ్య సురక్ష అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు గ్రామాలకే వెళ్లి ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, ఇఒఆర్‌డి వెంకట్‌లక్ష్మి, మండల కన్వీనర్ నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామ్మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, జగన్నాథరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శాంతి, వైద్యాధికారి షమీంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంతకు బీపీ పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

రాయదుర్గం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని భంభం స్వామి లేఔట్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే గ్రామీణుల వద్దకు వైద్యులే వచ్చి సేవలు అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు వలిబాషా, శ్రీనివాస్‌యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, ఆరోగ్య సురక్ష శిబిరం కన్వీనర్ డాక్టర్ సందేశ్, వార్డు సభ్యులు గోవిందరాజులు, గోవింద, శ్రీనివాసరెడ్డి, లావణ్య, దేవరాజ్, శ్రీలక్ష్మి, శారద, అజయ్, నాయకులు శివ, దివాకర్, బషీర్, నిజాం, వైద్య ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మెచ్చిరిలో సర్పంచి ఉల్లెమ్మ ఆధ్వర్యంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు కాపు భారతి, తహశీల్దార్ మారుతి, ఎంపిడిఒ కొండయ్య, ఎంపిటిసిలు, మండల వైద్యాధికారులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : మండల పరిధిలోని గోనబావి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో దాదాపు 257 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో 15 మందిని వివిధ చికిత్సల కోసం ఆసుపత్రులకు సిఫారసు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట వైద్యులు బాలాజీనాయక్, డాక్టర్ సందేశ్, ప్రత్యేక వైద్యులు, మండల అధ్యక్షురాలు భవానీ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, మురళీధర్, వైద్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బెలుగుప్ప : పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం లాంటిదని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపిపి పెద్దన్న, వైసీపీ మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచి సాలిబాయి ప్రారంభించారు. ఈ వారు మాట్లాడుతూ ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా వైద్యులు ఇళ్ల వద్దకే వచ్చి మంచి వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కార్తీక్‌కుమార్‌రెడ్డి, కుముదా లోకేష్, ఎముకల వైద్యులు ఎల్లోజా ప్రియాంక, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఎంపిడిఒ రామచంద్ర, ఎంఇఒ మల్లారెడ్డి, నాయకులు బి.శివలింగప్ప, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పేదవాడికీ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే సిఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ ప్రమీల, జడ్పిటిసి కంచిరెడ్డి సుధారెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, ఎంపిడిఒ నిర్మలకుమారి, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఐసిడిఎస్ సిడిపిఒ ఉమా శంకరమ్మ, సర్పంచి నాగమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, విఆర్ఒ తాతయ్య, నాయకులు నాగవర్ధన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్‌వి.నారాయణ, మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సునీత, జడ్పిటిసి నీలం భాస్కర్ కోరారు. శనివారం మండలంలోని రేకులకుంటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 321 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎముకుల వైద్యులు జిలానీ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, ఎంపిడిఒ తేజోష్ణ, సర్పంచి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరసనల 'మోత'



అనంతపురంలో డప్పులు కొడుతున్న ప్రభాకర్‌చౌదరి, కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

చంద్రబాబు అక్రమ అరెస్టులను నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో గంట కొడుతూ నిరసనల మోత మోగించారు. శనివారం సాయంత్రం జిల్లావ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ ఇళ్ల వద్ద గంట, ప్లేట్‌తో గెరిట, విజిల్, ఈలలు, డప్పుల మోత మోగించారు. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నివాసంలో నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి భార్య విజయలక్ష్మి, కుమారుడు మధుకర్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు ఆదినారాయణ, సాకే గంపన్న, సరిపూటి రమణ, నారాయణస్వామియాదవ్, డిష్.నాగరాజు, విజయశ్రీరెడ్డి, స్వప్న, సంగతేజశ్విణి, సరళ, మాజీ కార్పొరేటర్ రాజారావు, నటేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

19వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

బాబుకు తోడుగా నియంతపై పోరాటానికి మేము సైతం అంటూ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 19వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో బలిజ సంఘం నాయకులు డిష్.నాగరాజు, గుర్రం నాగభూషణం, సున్నం శ్రీనివాసులు, పావురాల శేఖర్, శీనా, కవిత, వసుం ధర, దేవి, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, రాములమ్మ దీక్ష చేపట్టారు. వీరి దీక్షలకు టిడిపి సీనియర్ నాయకులతో పాటు వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు.

రాయదుర్గం : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కుమ్మర, శాలివాహన సామాజిక వర్గీయులు శనివారం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్, రాష్ట్ర టిడిపి కుమ్మర శాలివాహన సాధికారిత కమిటీ కన్వీనర్ మదనపు పోతులయ్య, రాష్ట్ర డైరెక్టర్ ఓబుళపతి, గోపాల్, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు రామంజినేయులు, మాజీ జడ్పిటిసి కుమ్మర మలికార్జున, మాజీ ఎంపిటిసి పురుషోత్తం, మండల కన్వీనర్లు హనుమంతు, లాలెప్ప, ఆనంద్‌రాజు, సీనియర్ కార్యకర్త నీలప్ప, లోకేష్, నియోజకవర్గ కుమ్మర సాలివాహన అధ్యక్షుడు ఆనంద్, నాగరాజు, రమేష్, శంకర్, రామంజినేయులు, నాగప్ప, తిప్పస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమన్నారు. అంతేగాకుండా చంద్రబాబు ఆలోచనలు నిరంతరం ప్రజల కోసమే ఉంటాయన్నారు. అలాంటి ఆయన్ను అరెస్టు చేసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

ఉరవకొండ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉరవకొండలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు శనివారం 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షురాలు సుంకరత్నమ్మ, వెంకటమ్మ మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబుపై కక్షపూరితంగా కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. రాష్ట్రానికి, దేశానికి దిక్సూచి లాంటి వ్యక్తిని జైల్‌లో పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో నియంతపాలన కొనసాగిస్తున్న జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

శింగనమల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మండల కేంద్రంలో శిరోముండనం చేయించుకున్నారు. టిడిపి నాయకులు ఎం.ఆదినారాయణ, డేరంగుల శంకరయ్య, సుధాకర్‌నాయుడు, రంగస్వామి, నరేష్‌కుమార్, ప్రసాద్, రాందాస్, నాగరాజు, బాబావలి, పట్నం అంకన్న, నాగులగుడ్డం రాందాస్, మాధవ, రోగప్ప, లక్ష్మన్న, తరిమెల రంగనాథ్, మాధవ, నవీన్‌కుమార్, ఆసాద్ మునయ్య, ప్రసాద్, వెంకటేష్, చంద్ర, తదితరులు శిరోముండనం చేయించుకున్నారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో టిడిపిని ఆపలేరన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వెంకటేష్, దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, బండి పరశురాం, నాగభూషణ, వెంకటప్ప, బెస్త నారాయణస్వామి, అమర్నాథ్, మహమ్మద్‌గౌస్, సావిత్రమ్మ, దండు ప్రకాష్ పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : చంద్రబాబు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, తనయుడు జేసీ అస్మిత్‌రెడ్డి మండల పరిధిలోని జూటూరు నుంచి తిమ్మనచెరువు, మజ్జగిరి నరసింహస్వామి దేవస్థానం వరకూ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చిరు. ముందుగా వజ్రగిరి లక్ష్మీనరసింహస్వామికి పూజలు చేశారు. అనంతరం జూటూరు నుంచి వచ్చేటగిరి నరసింహస్వామి దేవస్థానం వరకూ పాదయాత్ర సాగించారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వజ్రగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద అభివృద్ధి పనులు చేస్తుంటే కొందరు స్వార్థపరులు అడ్డుకుంటున్నారన్నారు. ఆఖరికి ఇసుక తీసుకురావాలన్నా కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. పూర్తి వివరాలను త్వరలో బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రఘునాథ్, నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నర్సాపురం భాస్కర్‌రెడ్డి, సింగనగుట్టపల్లి నాగరాజు, రాజు, చిన్న ఎక్కలూరి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

గార్లదిన్నె : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం విజిల్లు వేస్తూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు గాండ్ల విశాలాక్షి, గుర్రం ఆదినారాయణ, దిసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, కన్వీనర్ పాండు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌నాయుడు, బాలకృష్ణ, శ్రీనివాసనాయుడు, తిరుమలేశు, జయరాం, గోరకటి వెంకటేష్, ఆవుల కిష్టయ్య, నాగభూషణ పాల్గొన్నారు.

రాయదుర్గం : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆ పార్టీ శనివారం సాయంత్రం రాయదుర్గంలో 'మోగిద్దాం మోత' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని వినాయక కూడలిలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఈలలు వేస్తూ.. చప్పట్లు కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, ధనార్థన, సనావుల్లా, ఇనాయత్ బాషా, వెంకటేశులు, జ్యోతి, ప్రశాంతి, తిప్పేస్వామి, అంజి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం మండలంలోని కొండుగారికుంట గ్రామంలో మోత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శననాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనుల పరిశీలన

అనంతపురం : అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రంపేట వద్ద జరుగుతున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం పరిశీలించారు. త్వరితగతిన బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం సోమనాథ్‌నగర్, వేణుగోపాల్ నగర్‌లలో చేపట్టనున్న బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, కార్పొరేటర్ సాకే చంద్ర, శ్రీనివాసులు, నాయకులు ఆది, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పట్టణ, మండల అధ్యక్షులకు సన్మానం

గుత్తి : వైసిపి పట్టణ, మండల అధ్యక్షులు డి.హుస్సేన్‌పీరా, జి.గోవర్ధన్‌రెడ్డిని పలువురు నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పదవులు ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే తమ నియామకానికి సహకరించిన సిఎం జగన్, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాల్మీకి శివ, నాయకులు బసినేపల్లి హుస్సేన్, కెఎం.రంగనాయకులు, జిఎం.బాషా, పూల సాదిక్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

అనంతపురం : నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలోని వేమన కేంద్రంలో ఆదివానం నిర్వహించనున్న ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వేమన ఫౌండేషన్ కార్యదర్శి అప్పిరెడ్డి హరినాథరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగువారు విడిపోయి ఆంధ్రరాష్ట్రంగా ఏర్పడినందుకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావంతులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

రాయదుర్గం : పట్టణంలోని మహమ్మదీయ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు 'జమీయత్-ఏ-అహ్లేహదీస్' సంస్థ నిర్వాహకులు అధ్యక్షులు మహమ్మద్ అమీన్ మదని కోశాధికారి నజీర్ ఉల్ హక్, మహమ్మద్ మసూద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్వయం సహకార బృందాలకు రుణ వితరణ

అనంతపురం : ఏడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక రామ్‌నగర్ బ్రాంచికి సంబంధించిన 10 స్వయం సహాయ బృందాలకు శనివారం రూ.కోటి రుణ వితరణ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత మాట్లాడుతూ స్వయం సహాయక బృందాలకు అతి తక్కువ వడ్డీకి రూ.20లక్షల వరకూ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో రాంప్రసాద్, పాలకవర్గ సభ్యులు జనార్దన్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సురేఖారాణి, డిజిఎం సుఖదేవబాబు, ఎజిఎం ప్రసన్నలక్ష్మి, రామ్‌నగర్ బ్రాంచి మేనేజర్ అనంతలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

బేతాపల్లిలో 'నా భూమి-నా దేశం'

గుత్తి : మండలంలోని బేతాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని మహాలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జాతిపితా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల నుంచి ర్యాలీగా వెళ్లి వివిధ ప్రదేశాల్లో మట్టిని సేకరించారు. సేకరించిన మట్టిని పాఠశాలకు తీసుకొచ్చి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుళపతి, సులోచన, శివప్రసాద్, సాధన, రవీంద్రనాథ్‌రెడ్డి, నరేంద్రగౌడ్, సుజాత, నిరుపమ, రామకృష్ణయ్య, రత్నకుమారి, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

అనంత నుంచి చెన్నైకి ఎసి బస్సులు

అనంతపురం : .జిల్లా కేంద్రం నుంచి తిరుపతి మీదుగా చెన్నయ్‌కి రెండు ఇంద్ర ఏసి బస్సు సర్వీసులు నడుపనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆథోని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి రోజూ రాత్రి 21.30 గంటలకు (సర్వీస్ నంబర్ 6616) అనంతపురం బస్‌స్టేషన్ నుండి బయలుదేరి తిరుపతి మీదుగా ఉదయం 6.45 గంటలకు చెన్నయ్ చేరనున్నట్లు తెలిపారు. తిరిగి చెన్నయ్ నుంచి రాత్రి 20.30 గంటలకు (సర్వీస్ నంబర్ 6617) బయలుదేరి అనంతపురానికి 6.00 గంటలకు చేరుకుంటుందన్నారు. ప్రయాణీకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులకు శిక్షణ

పుట్లూరు : మండల ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఫజులున్నీసాబేగం డ్రిప్ పరికరాల పనితీరు, ఫర్టిగేషన్, యాసిడ్ ట్రీట్‌మెంట్, పంటలకు సోకే చీడపీడలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ విడుదల చేయాలి : విఆర్‌పి

అనంతపురం : సిఎం జగన్ ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా మెగా డీఎస్సీ విడుదల చేయాలని విద్యార్థి రాజకీయ పార్టీ (విఆర్‌పి) రాష్ట్ర అధ్యక్షుడు టిపి రామన్న డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విఆర్‌పి ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ ఎదుట వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 28 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా పట్టించుకోలేదన్నారు. వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాములు, సాయి, గోపాల్, శివకుమార్, నందకిషోర్, ముంతాజ్‌బేగం, రమేష్, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

గుత్తి : ప్రమాదవశాత్తు మరణించిన రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థికసాయం పంపిణీ చేశారు. గుత్తి రైల్వే డీజిల్ లోకో షెడ్డులో టెక్నీషియన్-2గా విధులు నిర్వహిస్తున్న లోకేష్ సెప్టెంబర్ 23న అనంతపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో ఆయన భార్య శ్రీలతకు యూనియన్ ఆధ్వర్యంలో రూ.2లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. అలాగే గుంతకల్లు డీజిల షెడ్‌లో ఆగస్టు 21న శాంతారామ్ అనే కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించాడు. దీంతో ఆయన కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును అందజేసినట్లు నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శర్మ, ఎడి ఎస్.నారాయణ, గుత్తి డీజిల్‌షెడ్ కార్యదర్శి రామాంజనేయులురెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన ఎస్పీ

అనంతపురం క్రైం : జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ కె.మన్మథరావుని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

కాలువలో మృతదేహం లభ్యం

మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

బొమ్మనహాల్ : మండలంలోని తుంగభద్ర ప్రధాన కాలువలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మృతదేహానికి వెనుకవైపునకు చేతులు విరిచి కాళ్లకు తాళ్ల కట్టి మృతిచెందడం వల్ల హత్యగా అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా హత్య చేసి ప్రధాన కాలువలో వేశారా.. లేదా.. అతనే తాళ్లు కట్టుకుని దూకాడా.. అనే వివరాలను సేకరిస్తున్నట్లు తెఇపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

ఉరవకొండ అనంతపురం జిల్లా

4 పేజీలు | ప్రత్యేక అనుబంధం | అక్టోబరు 2023

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

డా॥ సీదిరి అప్పలరాజు గారు
పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి

శ్రీమతి గౌతమి గారు
జిల్లా కలెక్టర్, అనంతపురం

నిజాలను నిర్భయంగా ప్రజల ముందు ఉంచుతూ, ఎప్పటి కప్పుడు తాజా వార్తలను ప్రజలకు అందిస్తూ, కార్మిక, కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

పశుసంవర్ధక శాఖ, ఉరవకొండ.

"అనంత" అభివృద్ధి ప్రదాతకు కృతజ్ఞతలు

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ మరియు దసరా, దీపావళి శుభాకాంక్షలు

అనంత నగర అభివృద్ధికి అహర్నిశలు కృష చేస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషిచేస్తున్న అనంతపురం అర్బన్ శాసనసభ్యులు శ్రీ అనంత వెంకట్రామిరెడ్డి గారికి, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి శ్రీ ఆదిమూలపు సురేష్ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
వారి మార్గదర్శకంలో అనంతపురం నగర ప్రజలందరి సహకారంతో నగరపాలక సంస్థను సుందర అనంతగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని తెలియజేస్తూ..
మరియు ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మీ...
మహమ్మద్ వసీం సలీమ్
మేయర్
అనంతపురం నగరపాలక సంస్థ

ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం కథనాలు, నిర్భయంగ రాస్తూ.. దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి అడుగుడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, బెలుగుప్ప మండల ప్రజలకు "దసర దీపావళి" శుభాకాంక్షలతో..
మీ..

శ్రీమతి కుమ్మతి మమత
జెడ్పీటీసీ, రామసాగరం గ్రాం॥
బెలుగుప్ప మం॥

త్రిలోకనాథరెడ్డి
వైసిపి నాయకులు
రామసాగరం, బెలుగుప్ప మం॥

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల మన్ననలను చూరగొంటూ, ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ప్రతిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, యాజమాన్యనికి, సిబ్బందికి అభినందలు తెలుపుతూ...

పెద్దన్న ఎంపిపి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు వైసిపి సీనియర్ నాయకులు, దుద్దేకుంట (గ్రా॥) బెలుగుప్ప (మం)

బి.శివలింగప్ప సింగిల్ విండో అధ్యక్షులు, వైసిపి నాయకులు, బెలుగుప్ప (మం).

పాటిల్ శ్రీనివాసులు అగ్రిబోర్డ్ అడ్వజర్ కమిటీ ఛైర్మన్, వైసిపి మండల కన్వీనర్, బెలుగుప్ప (మం)

జె.రామేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు, బెలుగుప్ప (మం)

ఊరివాకిలి రామిరెడ్డి సర్పంచ్, నక్కలపల్లి (గ్రా) బెలుగుప్ప (మం)

కె.పుష్పావతి వైస్ ఎంపిపి, వైసిపి నాయకురాలు, తగ్గుపర్తి (గ్రా), బెలుగుప్ప (మం).

కె.గోపాల్ ఆవులెన్న సింగల్ విండో డైరెక్టర్, వైసిపి నాయకులు, తగ్గుపర్తి (గ్రా) బెలుగుప్ప (మం)

జి.శ్రీనివాసులు ఆవులెన్న సింగల్ విండో అధ్యక్షులు వైసిపి నాయకులు, యలగల వంక (గ్రా), బెలుగుప్ప (మం).

టి.పొతన్న వైసిపి నాయకులు, బెలుగుప్ప (మం).

సి. ఎర్రిస్వామి సర్పంచు, వైసిపి నాయకులు, హనిమరెడ్డి పల్లి (గ్రా), బెలుగుప్ప (మం).

ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

అందరికీ విజయం.... అన్నింటా విజయం !
ఉపాధ్యాయుల సమిష్టి విజయం...
విద్యార్థుల సామూహిక విజయం !!
విధానం ఏదైనా, పరీక్ష ఏదైనా అఖండ విజయం
శ్రీ వివేకానంద స్కూల్ కే సాధ్యం.

SSC 2022- 2023 సం॥లో 500 పైగా మార్కులు సాధించిన శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు

V.ANUSHA 585
D.ANJALI 583

K.Md. SUBHAN 579, K THANMAYI SAI SREE 575, A THARUNA SREE 572, M KEERTHI SREE 572, V SAHASRA 572, R SRAVANI 570, M RAMCHARAN 568, R SAI NATH
B MANOJ 567, C SAHITHI 563, A GAYATRI 563, Y GURU AKHIL 560, K.Md RAWOOF 560, C. KEERTHANA YADAV 557, B ANJUMNAAZ 553, G. SAI LIKHITHA
P PAVAN KUMAR 548, N VIKAS 547, K BRAHMINI 546, M MARY 546, G RAVI TEJA 544, S SOMANATH 538, C PALLAVI 538, R. HRISHITHA REDD
B SANA AFRIN 533, M SIDDARTHA 533, C LASYAA PRIYA 528, C YOGISWAR 528, P UMA SHANKAR 528, R BHARATH 527, K RISHITHA 527, D.J. SAMEER
K AYESHA SIDDIQA 524, P VAGESH 522, M LIKHITHA 521, B VARDHAN 519, G IRFAN 518, N JOSHITHA CHOWDARY 516, P ABDUR RAQEEB 512, B SANJEEV REDD
J SOWRABH 510, K MAHITHA 509, B MAHIMA JYOTHI 501

SRI VIVEKANANDA E.M.SCHOOL
Nursery To 10th Class
Waterworks Road, Uravakonda.
Cell : 9491510162, 9493360534

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దినదినాభివృద్ధి చెందుతూ.. ప్రజల పక్షాన అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం సందర్భంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు

సప్తగిరి మల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా సామాగ్రి, ఆర్థికసహాయం చేస్తున్న దృశ్యం

ఆర్డర్లపై క్యాటరింగ్ చేయబడును 9440493536

సప్తగిరి మల్లికార్జున
సెపక్‌తక్రా క్రీడా సంఘం జిల్లా అధ్యక్షులు, సప్తగిరి మల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, ఉరవకొండ

న్యూ సప్తగిరి ఫ్యామిలీ రెస్టారెంట్, ఉరవకొండ

జిల్లాలో పడకేసిన పారిశ్రామిక రంగం

కొత్త పరిశ్రమల జాడలేదు..

మూతబడిన పరిశ్రమల ఊసు లేదు..

ఆందోళనలో నిరుద్యోగ యువత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పారిశ్రామికంగా అనంతపురం ఎదగడానికి అవసరమైన అన్ని వనరులూ ఉన్నా పాలకుల చిత్తశుద్ధి లోపం కారణంగా వెనుకబడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా ఏర్పాటైన అనంతపురం జిల్లాలో భారీ, మధ్య తరహా పరిశ్రమలు కేవలం 16 మాత్రమే ఉన్నాయి. వీటిలో మధ్య తరహా పరిశ్రమలు 79, సూక్ష్మ పరిశ్రమలు 357 ఉండగా వీటన్నింటిలోనూ కేవలం 20 వేల మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారు. గతంలో ఉన్న పరిశ్రమలు మూతపడంతో వేలాది మంది ఉపాధి కోల్పోయారు. వీటిని తెరిపిస్తామని ప్రతి ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణ మాత్రం చేయడం లేదు. ఉన్న పరిశ్రమల్లోనూ సిమెంటు, స్టీల్ పరిశ్రమలే ఉన్నాయి. తాడిపత్రి ప్రాంతంలో పెన్నా, అల్ట్రాటెక్, సాగర్ సిమెంటు పరిశ్రమలు, ఆర్జీస్ స్టీల్ పరిశ్రమలు ఉన్నాయి. తక్కినవి చూస్తే బొమ్మనహాల్, డీ.హీరేహాళ్ ప్రాంతంలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు ఉన్నాయి. మిగిలినవి చిన్న, సూక్ష్మ స్థాయి పరిశ్రమలే ఉన్నాయి. గతంలో ఉమ్మడి జిల్లాలో కియా పెద్ద పరిశ్రమ ఉన్నప్పటికీ అది సత్యసాయి జిల్లాలోకి పోవడంతో ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి కల్పించే ఒక్క పరిశ్రమ లేదు.

మూతబడిన గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు

ప్రాంతం	మూతపడిన పరిశ్రమలు	ఉపాధి కోల్పోయిన కుటుంబాలు
గుంతకల్లు	స్పిన్నింగు మిల్లు	200
గుంతకల్లు	స్లీపర్ కోచ్ ఫ్యాక్టరీ	300
రామగిరి	గోల్డ్‌మైన్స్	500
అనంతపురం	ఎపి లైటింగ్స్	500
అనంతపురం	డాల్డా ఫ్యాక్టరీ	300
అనంతపురం	పట్టాభి ఫోర్డు	80
ఉరవకొండ	మినీ స్పిన్నింగు మిల్లు	50
ఉరవకొండ	షీట్ మెటల్ వర్క్సు	50

మాటలకే పరిమితమైన కుదురేముఖ్..

డీ.హీరేహాళ్ మండలంలో నేమకల్లు వద్ద కుదురేముఖ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు 2012లో అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు మూడు ప్రభుత్వరంగ సంస్థలు, ఎపిఎండిసి, రాష్ట్రీ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, కుదురేముఖ్ త్రైపాక్షిక ఒప్పందం సైతం చేసుకున్నాయి. డీ.హీరేహాళ్ మండలంలోని ఇనుప గనుల్లో తవ్వకాలతోపాటు, ముడి ఇనుము తయారు చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. అయితే ఈ పరిశ్రమకు అవసరమైన గనుల కేటాయింపు జరగలేదు. దీంతో ఒప్పందం కేవలం సంతకాలకే పరిమితమైంది. అనుకున్న ప్రకారం ఈ పరిశ్రమ ఏర్పాటై ఉంటే విశాఖ ఉక్కుకు అవసరమైన ముడి ఇనుము లభించడంతోపాటు అనంతపురం జిల్లాలో మూడు వేల మందికి ఉపాధి లభించే అవకాశాలుండేవి.

గుంతకల్లు స్పిన్నింగు మిల్లు తెరిపిస్తామని హడావుడి

వైసిపి అధికారంలోకి వచ్చాక ఎంపి రంగయ్య గుంతకల్లు స్పిన్నింగు మిల్లును తెరిపించే చర్యలు చేపట్టినట్లు హడావుడి చేసినా తర్వాత పట్టించుకోలేదు. అప్పట్లో ఒక సంస్థ ప్రతినిధులు కూడా వచ్చి చూసి వెళ్లారు. కానీ 'ఎక్కడ వేసిన గొంగళి' అక్కడే విధంగా తయారైంది. ఇప్పుడు ఆ ఊసే ఎత్తేవారు కరువయ్యారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో స్పిన్నింగు మిల్లు అంశం తెరపైకి వస్తుంది. ఆ తర్వాత ఎవరూ పట్టించకునే వారు ఉండటం లేదు.

బంగారు, వజ్రాల అన్వేషణకు సాగుతున్న కసరత్తు

రామగిరిలో మూతబడిన గోల్డ్ మైన్సులో తవ్వకాలు మొదలుపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఈ ఏడాదిలోనే టెండర్లు సైతం ఆహ్వానించింది. కొంతమంది తవ్వకాలకు ముందుకొచ్చారు. అన్ని రకాల అనుమతులు పూర్తయితే ఏడాది తర్వాత బంగారు మైన్సు తవ్వకాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఇందులో ఎంత మందికి ఉపాధి లభిస్తుందో చూడాల్సి ఉంది. అదేవిధంగా జిల్లాలో వజ్రాల తవ్వకాలపైనా అనేక సంస్థలు అన్వేషణలు చేపడుతూనే ఉన్నాయి. పూర్తి స్థాయిలో గుర్తించి తవ్వకాలు ఎప్పుడు మొదలు పెడతారన్నది చూడాల్సి ఉంది.

విడపనకల్ మండలాభివృద్ధే ధ్యేయం

ప్రజలకు సేవ చేయడంతోనే జీవితానికి సార్థకత - ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

విడపనకల్ మండలంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కషి చేస్తున్నానని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో విడపనకల్లు ఎంపీపీగా ఎంపిక చేసిన ఉరవకొండ నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు ప్రణయ్ రెడ్డి సహకారంతో మండల వ్యాప్తంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కషి చేస్తానన్నారు. ప్రజాశక్తి వార్షికోత్సవం ప్రత్యేక సంచిక సందర్భంగా ఆమె పలు విషయాలను వెల్లడించారు. మండలంలో తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యం, ,రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

విడపనకల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలో భాగంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి సూచనలు మేరకు ఎప్పటికప్పుడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చేరవేస్తూ వేగవంతంగా తాగునీటి పైప్లైన్ల మరమ్మతులు చేస్తున్నామన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి గ్రామ మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ముందుకెళ్తున్నట్లు చెప్పారు. సిసి రోడ్లు, వీధిలైట్లు, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన నిధులతో అన్ని గ్రామాల్లో ప్రత్యేక అవసరాలను గుర్తించి అభివద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు.

రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి

మండల వ్యాప్తంగా వేరుశనగ, పప్పుశనగ, మిరప, పత్తి, వరి తదితర పంటలు రైతులు సాగు చేసుకుంటున్నారు. జిబిసి కెనాల్ ద్వారా పాల్తూరు, ఉండబండ, కనకముక్కల, హావలిగి, వి.కొత్తకోట, విడపనకల్, వేల్పుమడుగు, ఆర్.కొట్టాల, గడేకల్, ఎన్.తిమ్మాపురం, హంచనహాళ్, కడదర బెంచి, డోనేకల్, తదితర గ్రామాల వ్యవసాయ భూములకు సాగునీరు సరఫరా చేస్తున్నారని జిబిసి కెనాల్ ఖరీఫ్ సీజన్‌కు ముందు కరకముక్కల గ్రామ సమీపంలో గండిపడడంతో తన సొంత నిధులను వెచ్చించి మరమ్మతు పనులు చేపట్టారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తున్న విత్తనాలు ఎరువులు ప్రత్యామ్నాయ విత్తనాలను ఎప్పటికప్పుడు రైతులకు సక్రమంగా పంపిణీ చేసేలా అధికారులు రైతులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ రైతాంగ అభివద్ధికి శక్తి వంచన లేకుండా కషి చేస్తున్నట్లు తెలిపారు. జిబిసి కెనాల్‌లో పేరుకుపోయిన మట్టి చెత్తాచెదారం, కంప చెట్లు తొలగించడంతోపాటు గ్రామంలో నుంచి పొలాలకు వెళ్లే రహదారులు ఇరుపక్కల ఉన్న కంపచెట్లు కూడా తొలగించి రైతులకు ఇబ్బందులు లేకుండా సేవలందిస్తున్నట్లు తెలిపారు.

గడేకల్‌లో ఈద్గా భవన నిర్మాణానికి లక్ష విరాళం

పరిధిలోనే గనేకల్ గ్రామంలో ముస్లిములు నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా భవన నిర్మాణానికి ఎంపిపి కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి దంపతులు సొంతంగా లక్ష రూపాయలు అందజేశారు. ఉత్తమ విద్యార్థులకు సన్మానాలులి మండల పరిధిలో ఆయా గ్రామాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను గుర్తించి వారికి సన్మాన సభలు ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా ఎంపిపి కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి దంపతులు నిలుస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో హెచ్‌ఈసి గ్రూపులో రాష్ట్ర ప్రథమ స్థానాన్ని సాధించి, ముఖ్యమంత్రి చేత అవార్డు రివార్డుతోపాటు ప్రశంసలు అందుకున్న పొలికి గ్రామానికి చెందిన కీర్తిశ్రీని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఎన్.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇందిర వెంకటేశ్వర యూనివర్సిటీలో తెలుగులో పిహెచ్‌డి సాధించినందుకు అభినందించారు.

వికలాంగులకు చేయూత

విడపనకల్ మండల కేంద్రంలో వికలాంగులకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఐదు సెంట్ల స్థలం మంజూరు చేసేలా కషి చేశామన్నారు. భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి వికలాంగులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. తన సొంత గ్రామం గడేకల్‌తో పాటు మండల ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నాన్నారు. ఎంపిటీసీగా అఖండ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎలప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు.

విశ్వేశ్వరెడ్డితో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎంపిపి కరణం పుష్పావతిభీమ్‌రెడ్డి

సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపిపి

విశ్వేశ్వరెడ్డితో కలిసి సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న ఎంపిపి పుష్పావతి భీమ్‌రెడ్డి

సమాజ సేవలో సప్తగిరి మల్లీ ఫౌండేషన్

విద్యా,క్రీడా రంగాల్లో అభివృద్ధికి ప్రోత్సాహం - సప్తగిరి మల్లీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మల్లికార్జున

మల్లికార్జున

ప్రజాశక్తి-ఉరవకొండ

సమాజం మనకెంతో ఇచ్చిందని, అందులో కొంతైనా తిరిగి ఇస్తే సమాజాభివద్ధిలో భాగం పంచుకున్న వారమౌవుతామన్న మంచి ఉద్దేశంతో సప్తగిరి మల్లీ ఫౌండేషన్‌ను స్థాపించినట్లు వ్యవస్థాపకులు సేపక్ తక్ర క్రీడా సంఘం జిల్లా అధ్యక్షులు, ఉరవకొండ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున పేర్కొన్నారు. ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా ఆయన పలు విషయాలను పంచుకున్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో ప్రజలందరూ ఎంతో భయాందోళన మధ్య జీవనం సాగించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తిని కలిసేందుకు రక్తసంబంధీకులు, కుటుంబ సభ్యులు భయపడ్డారు. ఇలాంటి పరిస్థితులో తాను కరోనా వ్యాధిగ్రస్తులకు భోజనం పెట్టే అవకాశం లభించింది. కరోనా విపత్కర పరిస్థితుల్లో పేదలకు భోజనం పెట్టాను. ఉరవకొండ పట్టణంలో పారిశుధ్య కార్మికులు, ప్రయాణికులకు తన సొంత నిధులు వెచ్చించి ఉచితంగా అన్నదానం చేశాను. ఉరవకొండ పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లో ఎంతో మందికి తనవంతు సాయం అందించాను.

క్రీడాకారులకు దుస్తులు, కిట్లు పంపిణీ

తాను చదువుకున్న రోజుల్లో క్రీడా పోటీల్లో పాల్గొనే వాడినని ఆ సమయంలో కనీసం క్రీడా దుస్తులు క్రీడా పరికరాలు లేక ఎన్నో ఇబ్బందులు పడే వాడినని గుర్తుచేసుకుని ప్రస్తుత సమాజంలో ఎంతోమంది విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో వారికి బాసటగా నిలిచాను. ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించి క్రీడా పోటీల్లో పాల్గొనడానికి నైపుణ్యం ఇప్పించే ఏర్పాటు చేశాం. క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించడంతోపాటు క్రీడా పరికరాలు, దుస్తులు పంపిణీ చేశాం. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అర్హత సాధించిన క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించాం. క్రీడాకారులకు మనోధైర్యాన్ని నింపడమే కాకుండా ఏ సమయంలోనైనా సంప్రదిస్తే సప్తగిరి మల్లీ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో వందశాతం సహాయ సహకారాలు అందించేలా కషి చేస్తున్నాం. క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా రెండు పర్యాయాలు ఉరవకొండ పోలీస్ స్టేషన్ క్రీడా మైదానంలో జిల్లా రాష్ట్రస్థాయి బాల బాలికలకు సేపత్ తక్రా పోటీలు నిర్వహించాం. ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన దాదాపు 350 మంది విద్యార్థులతో పాటు నిర్వాహకులకు మొత్తం దాదాపు 450 మందికి ఉచిత భోజన వసతి సౌకర్యం ఏర్పాటు చేశాం. ఉరవకొండ మండల పరిధిలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డెత్ బాడీ ఫ్రీజర్‌ను కూడా ప్రజలకు అందుబాటులోకి తచ్చినట్లు మల్లికార్జున తెలిపారు. చేతనైనంత వరకు తోటి వారికి తనవంతు సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు సప్తగిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మల్లికార్జున తన మనసులో మాట తెలిపారు.

అన్నదానం చేస్తున్న మల్లికార్జున

క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న మల్లికార్జున

డెత్ ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసిన సప్తగిరి మల్లి ఫౌండేషన్

నాటి ఉరగాద్రి.. నేటి ఉరవకొండ..!



ప్రజాశక్తి-ఉరవకొండ

ఒకనాటి ఉరగాద్రి నేటి ఉరవకొండగా పిలవబడుతోంది. ఉరగం అంటే పాము అని అద్రి అంటే కొండా అని అర్థం. పాము పడగ ఆకతిలో ఉరవకొండ పోలి ఉంది. ఉరవగాద్రిగా పిలవబడే ఈ పట్టణం కాలక్రమంలో ఉరవకొండగా చరిత్రకెక్కింది. భిన్నత్వంలో ఇక్కడ ఏకత్వం ఉంది. కొండచుట్టూ దిగువన చేనేత కుటుంబాలు నివసిస్తున్నాయి. ఊరికి మధ్యలో కొండ ఉంది. పట్టణ జనాభా 50 వేల పైచిలుకు ఉంది. అధిక శాతం చేనేతలు, రెండవ స్థానం దళితులు, మూడవ స్థానం మహమ్మదీయులు, మిగతా భాగం అన్ని కులాలకు చెందిన వారు నివసిస్తున్నారు. కొండమీద బడే సోమప్ప దేవాలయంలో వెలిసి ఉన్నారు. కొందరు బ్రిటిష్ వారు అప్పట్లో కొండపైకి వెళ్లి గుహను ధ్వంసం చేసే ప్రయత్నాలు చేయగా ఇక్కడ నేనున్నానంటూ ఓ పెద్ద శబ్దం వారికి వినిపించింది. బడా సోమప్పఅని పిలిచేవారు. కాలక్రమీన బడే సోమప్ప అని పిలవబడుతున్నారు. కొండపైకి వెళ్లడానికి కొందరు దాతలుమెట్ల రహదారిని నిర్మించారు. శివరాత్రి పర్వదినాన మెట్లను, దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు.

ఉరవకొండ పేరు గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపిస్తుంది. జగద్గురు కరిబసవ స్వామి హైస్కూల్లో పుట్టపర్తి సాయిబాబా విద్యాభ్యాసం చేశారు. పట్టణంలో ఓ గుండు సమీపంలో ఆయనకు జ్ఞాన సిద్ధి లభించింది. దీంతో ఉరవకొండకు అంతర్జాతీయ పరిధిలో పేరు ఉంది. కొండకు దిగువన చెరువు కట్ట సమీపంలో బీబీ జైనబ్బీ దర్గా ఉంది. ప్రతి ఏడాదీ ఉరుసు జరుపుకుంటారు. ఉరవకొండ ఉద్యమాలకు పుట్టిల్లు. పీపుల్స్ వార్ రాష్ట్ర కార్యదర్శి బండయ్య మాస్టర్ అలియాస్ మహాదేవ్ వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామవాసి. ఇతను పంతులు ఉద్యోగాన్ని వదిలి ఉద్యమంలో కలిసిపోయి బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారు. 770 మూలమటాలకు కేంద్ర బిందువైన జగద్గురు కరిబసవ స్వామి గవిమఠం ఉరవకొండలో ఉంది. మహాత్మా గాంధీ స్వాతంత్రానికి పూర్వమే ఇక్కడ హరిజన హాస్టల్ని ప్రారంభించి, హరిజనుల విద్యాభివద్ధికి ఉద్ధరణకు కషి చేశారు.

ఆహ్లాదం.. ఆనందం... పెన్నహోబిలం క్షేత్రం

ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు

ప్రజాశక్తి-ఉరవకొండ

జిల్లాలో ప్రముఖ పర్యాట కేంద్రాల్లో ఒకటిగా పెన్నహోబిలం గుర్తింపు ఉంది. ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చేదిలా ఇక్క ఆలయం, పరిసర ప్రాంతాల్లో ఉంటాయి. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా కర్నాటక, తమిళనాడు నుంచి పర్యాటకులు పన్నహోబిలం క్షేత్రాన్ని తిలకించేందుకు వస్తుంటారు. పెన్న అహోబిలంలో నరసింహస్వామి ఉగ్ర రూపం అనంతరం ఇక్కడ శాంతి నారసింహుడుగా కొలువయ్యాడని చరిత్ర చెబుతోంది.

9వ శతాబ్దంలో రాజేంద్రచోళుడనే చోళరాజు ఆ దోవలో వెళ్తూ, కాకతాళీయంగా ఈ దేవాలయాన్ని చూశారు.గోపురం, ప్రాకారాలతో వున్న ఈ ఆలయం పాదముద్రికపై ఆలయం వుండటం చూసి ఆశ్చర్యపోయాడట. అప్పటికే ఈ క్షేత్రం పునరుద్ధిరంపబడింది గానీ, దానికి కారకులెవరో తెలియదు. రాజేంద్రచోళుడు అప్పటికే తంజావూరులోని బహదీశ్వరాలయాన్ని నిర్మించాడు. ఆయన, పెన్నహోబిలంలో కొండకిందవున్న లక్ష్మీదేవి ఆలయ గోపురాన్ని బాగుచేయించి, శ్రీ నరసింహస్వామి, లక్ష్మీదేవి, భూదేవిల పంచలోహ ఉత్సవ విగ్రహాలను ఆలయానికి సమర్పించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అప్పలరాజు అయ్యగారి భార్య అమ్మవారి ఆలయాన్ని పూర్తిగా పునరుద్దరింపచేసినట్లు దేవాలయంలో వున్న శిలా శాసనంద్వారా తెలుస్తున్నది. రాజ ప్రతినిధులిద్దరూ నాలుగువైపుల గోపురాలకు మెట్లు ఏర్పాటు చేశారు. వీటిలో దక్షిణ దిశలోని గోపురం కొంచెం చిన్నదిగా ఉంటుంది. ఈ గోపురం చిన్నదిగా ఉండటానికి కారణం తెలియదు. దీనిని పాలగోపురం అంటారు. ఒక గొల్ల వనిత పాలు అమ్మగా వచ్చిన డబ్బుతో ఈ గోపురాన్ని నిర్మింపచేసినదని ప్రజలు చెప్పుకుంటారు. ఉదిరప్పనాయుడు ఆలయ పునరుద్ధరణతో బాటు దాదాపు 50 అడుగుల ఎత్తున్న ఏకశిలా దీపస్తంభమును, సదాశివరాయల దిగ్విజయ యాత్రకు గుర్తుగా మరొక ఏకశిలా స్తంభమును స్వామి గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టింపచేశాడు.

లక్ష్మి నరసింహస్వామి విగ్రహం

పెన్నహోబిలక్షేత్రం

పెన్నహోబిలంలో చూడదగిన ప్రదేశాలు

పెన్నహోబిలం క్షేత్రంలో చూడదగిన ప్రదేశాలు చాలా ఉన్నాయి. లక్ష్మమ్మకోనేరు, అక్కడ ఉన్నరెండు జలపాతాలు, చెట్లతొర్రలనుంచి వచ్చేనీరు, అందంగా నిర్మించిన పాలగోపురం భక్తులను సందర్శకులను ఎంతో ఆకర్షిస్తోంది. ఇలా ఒకవైపు పుణ్యక్షేత్రంగా, అటు పర్యాటక క్షేత్రంగా భక్తులను ప్రజలను పెన్నఅహోబిలం విశేషంగా ఆకట్టుకొంటోంది.

ప్రజా సంక్షేమానికి తోడ్పాటు

బెళుగుప్ప జెడ్పీటీసీ మమత

ప్రజాశక్తి-బెళుగుప్ప

ప్రజా సంక్షేమానికి తవంతు తోడ్పాటు అందిస్తూ ప్రజాప్రతినిధికి ముందుకు సాగుతున్న బెళుగుప్ప జెడ్పీటీసీ మమత తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా ఆమె పలు విషయాలను వెల్లడించారు. సేవా కార్యక్రమాలు, నలుగురికి సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బెళుగుప్ప మండలం రామసాగరం గ్రామానికి చెందిన త్రిలోక్‌నాథ్‌రెడ్డి సతీమణి కుమ్మతి మమత గత పదేళ్లుగా వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

బెళుగుప్ప జెడ్పీటీసీ మమత

మండలంలోని నరసాపురం గ్రామంలో క్రీడాకారులకు అవసరమయ్యే క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. శీర్పి కొట్టాల, ఇతర గ్రామాల్లో విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. మండలంలోని పలు దేవాలయాలకు అవసరమైన సాయం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందజేశారు. భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని జెడ్పీటీసీ మమత తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్

శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్

వివేకానంద స్కూల్

ప్రజాశక్తి-ఉరవకొండ

పరీక్ష ఏదైన అఖండ విజయం ఉరవకొండ పట్టణంలోని శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలదే అని కరస్పాడెంట్ పేర్కొన్నారు. ప్రజాశక్తి వార్షికోత్సవం ప్రత్యేక సంచికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులు గ్రామీణ ప్రాంత విద్యార్థులు అయినందున ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా తీర్చిదిద్దేకు తమ పాఠశాలలో అనుభజ్ఞులైన ఉపాద్యాయు ఉండడంతో అత్యుత్తమ ఫలితాలు శ్రీవివేకానంద విద్యార్థులు సాధిస్తున్నారని చెప్పారు. విద్యతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక, సమాజం పట్ల వారిలో సేవా భావం పెంపోదించేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించే విదంగా స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్, వేదిక్ మ్యాథ్స్, సైన్స్ ఫైయిర్స్ రాణించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థీ పరిపూర్ణ విద్యార్థిగా తీర్చిదిండ్డడం తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. అందుకు నిదర్శనమే తమ పాఠాశాల విద్యార్థులు 2022-23 పదోతరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 600 మర్కులకు గాను తమ పాఠశాల విద్యార్థిని వి.అనూష 585 మార్కులు, డి.అంజలి 583 మార్కులు, కెఎమ్‌డి.సుభహన్ 579 మార్కులు సాదించి తమ పాఠశాల టాపర్స్‌గా నిలిచారని తెలిపారు. వీరే కాకుండా తమ పాఠశాలలోని 42 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించి పరీక్ష ఏదైన అఖండ విజయం ఉరవకొండ పట్టణంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులుదేఅని నిరూపించారు.